క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికి చర్యలు



అర్జీలు స్వీకరిస్తున్న వెంకటరమణ

రాజమహేంద్రవరం సిటీ: నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజల నుంచి మీ కోసం కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్టు నగర పాలక సంస్థ ఇన్‌చార్జి అదనపు కమిషనర్ ఎస్.వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి 20 అర్జీలను స్వీకరించామన్నారు. నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ బర్రే కొండబాబు క్వారీ సెంటర్‌లో తాగునీటి సమస్య ఉన్నందున పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. క్వారీ గోతుల్లో నీరు ఉండడంతో అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ వినూత్న, సిటీ ప్లానర్ జి.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజేష్‌కు సత్కారం



రాజేష్‌ను సత్కరిస్తున్న
ఎస్‌పీఎఫ్ డీఎస్పీ గంగరాజు తదితరులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(ఎస్‌పీఎఫ్)లో ఓఎన్‌జీసీలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న బి.రాజేష్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ మల్లికార్జున దేవస్థానానికి వెళుతున్నారు. ఈసందర్భంగా సోమవారం ఓఎన్‌జీసీ ట్రైనింగ్‌సెంటర్‌లో పదోన్నతి పొందిన బి.రాజేష్‌ను డీఎస్పీ డీడీ గంగరాజు, ఇన్‌స్పెక్టర్ వీఎస్ నారాయణ, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

ఘనంగా కార్తిక వన సమారాధన

కడియం: పద్మశాలీయ కార్తిక వనసమారాధన కడియంలో సోమవారం జరిగింది. కడియం పద్మశాలీయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంఘీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పిల్లాపాపలతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన



కడియంలో భద్రతా ప్రమాణం చేస్తున్న
విద్యుత్‌శాఖ సిబ్బంది

కడియం: విద్యుత్ లైన్ల భద్రత, ప్రమాదాల నివారణపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఏపీఈపీడీసీఎల్ డీఈ దాట్ల శ్రీధర్‌వర్మ అన్నారు. సోమవారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద సిబ్బందితో కలిసి విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించి, విద్యుత్ భద్రతా ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో కీలకమైన వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు తదితర వాటిపై తగు జాగ్రత్తలతో వ్యవహరించాలని కోరారు. విద్యుత్ సంబంధిత ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రూరల్ డీఈ సన్యాసిరావు, ఏఈలు శ్రీనివాస్, కోటిరావు, రామారావు, జేఈలు రమేష్, కాశి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు



శ్యామల	:	మెకానిక్ రాకీ
సూర్యమినీ	:	క
సూర్యప్యాలెస్	:	మెకానిక్ రాకీ
శివజ్యోతి	:	జీబ్రా
అనుశ్రీ	:	రణగల్
స్వామి	:	అమరన్
అశోక	:	లక్కీ భాస్కర్
రాజా	:	క
రంభ	:	ఉద్వేగం
ఊర్వశి	:	కంగువా
మేనక	:	ఆదిపర్వం
కుమారి	:	ఇష్క్
అప్సర	:	రోటీ కపడా రొమాన్స్
నామవరం		
వీఎస్ మహల్	:	అమరన్
ధవళేశ్వరం		
మురళీకృష్ణ	:	మెకానిక్ రాకీ
కడియం		
వెంకటసూర్య	:	అమరన్

శతాబ్దాల చరిత.. ఖకార్షా దర్గా ఘనత



హజ్రత్ ఖకార్షా ఖాదరీ ఔలియా దర్గా



బాబా సమాధి వద్ద ముజావర్ షేక్ అల్లాబక్ష్

- 6 నుంచి 297వ గంధోత్సవం
- ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో ఇన్నీసుపేట ప్రభుత్వ, బాలికోన్నత పాఠశాల సమీపంలో హజ్రత్ ఖకార్షా దర్గా ఉంది. మతాలకతీతంగా ఇక్కడ ప్రార్థనలు జరుగుతాయి. రాజరాజనరేంద్రుని కన్నా ముందే క్రీస్తుశకం 850–950 ప్రాంతంలో బాగ్దాద్ నుంచి ఇస్లాం పరిరక్షణకు సయ్యద్‌షా ఖకార్షా ఖాదర్ ఔలియా ఈ నగరానికి వచ్చి, ఇక్కడ ఉన్న చింతచెట్టు కింద నివసించేవారు. ఆయన సోదరి కూడా ఆయనతోపాటు ఇక్కడకు వచ్చారు. ఆయన ఎన్నో మహిమలను ప్రదర్శించేవారని భక్తులు నేటికీ చెప్పుకొంటున్నారు. ఖకార్షా దర్గా ప్రాంగణంలో పురాతనమైన పుట్ట ఉంది. నాగుల చవితి నాడు వేలాది మంది హైందవ భక్తులు ఈ పుట్టను సందర్శించి, పూజలు చేస్తారు. పుట్ట ఉన్న ప్రాంతంలోనే హజరత్ నాగూర్ మీరా సాహెబ్ దర్గా ఉంది. ఈ దర్గాలో ఉరుస్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు అన్ని మతాల వారు, విశ్వాసకులు హాజరు కావడం విశేషం.

ఉరుస్ కార్యక్రమాలివే..

ఖకార్షా దర్గా 297వ గంధోత్సవాలు ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి రోజు రాత్రి 9 గంటలకు గ్యార్మీ ఫాతెహా, అనంతరం పన్నీరు స్నానం ఉంటుంది. ఏడున ఉదయం 8 గంటలకు ఖురాన్ పఠనం, ఎనిమిదిన ఉరుస్ ఉత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా గుర్రం, ఫకీర్ల మేళాలతో ఊరేగింపు, అనంతరం గంధోత్సవం నిర్వహిస్తారు. అదే రోజు ఉదయం, సాయంత్రం అన్నదానం జరుగుతుంది. అలాగే తొమ్మిదో తేదీ రాత్రి 9 గంటలకు మహా ప్రవక్త (సఅవ) మిలాద్ షరీఫ్, దీపారాధన తదితర కార్యక్రమాలు ఉంటాయి.

దర్గాకు ఘనమైన చరిత్ర

హజరత్ సయ్యద్‌షా ఖకార్షా ఔలియా దర్గా(ఖకార్షా దర్గా)కు ఘనమైన చరిత్ర ఉంది. ఈ నెల 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గంధోత్సవం నిర్వహిస్తున్నాం. దర్గా వద్ద ఐదు ప్రదక్షిణలు చేస్తే కష్టాల నుంచి బయట పడవచ్చని భక్తుల నమ్మకం. పెద్ద సంఖ్యలో ఇక్కడకు వస్తారు. ఏర్పాటు చేస్తున్నాం. – షేక్ అల్లాబక్ష్, ఆర్గనైజర్/ముజావర్(షాగులాం), దర్గా కమిటీ

నిర్దేశించిన సమయంలో అర్జీలు పరిష్కరించాలి



పోలీస్ పీజీఆర్ఎస్‌కు వచ్చిన అర్జీదారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్

- జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్
- పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన
- పోలీస్ పీజీఆర్ఎస్‌కు 23 అర్జీలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం' (పీజీఆర్ఎస్)కు 23 అర్జీలు వచ్చాయి. జిల్లా నలుమూలల నుంచి పోలీసు కార్యాలయానికి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి సమస్యల స్వయంగా జిల్లా ఎస్పీ డి.నరసింహ కిశోర్ అడిగి తెలుసుకున్నారు. అర్జీలను నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాదిదారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయాలన్నారు. పోలీస్ పీజీఆర్‌కు 23 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, దొంగతనం కేసులు, ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు. పీజీఆర్ఎస్‌కు వచ్చిన అర్జీదారులకు జిల్లా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేసుల పురోగతిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(ఎడ్మిన్) ఎన్.బి.ఎం.మురళీకృష్ణ, ఇన్స్‌పెక్టర్(ఎస్‌బి) శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ (డీసీఆర్‌బీ) పవన్ కుమార్‌రెడ్డి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపు ఉపసంహరించాలి

కడియం: ప్రజలపై ఆర్థిక భారం మోపుతూ కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తాడాల కొండ్రాజు డిమాండ్ చేశారు. బుర్రిలంకలోని ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదని చంద్రబాబు నాయుడు పదేపదే చెప్పేవారని, అయితే ఎన్నికల తరువాత విద్యుత్ చార్జీలను పెంచడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక మంచి నూనె, ఉల్లిపాయలు, పప్పు దినుసులు తదితర నిత్యావసర ధరలు పెరిగిపోయాయని, వాటికి తోడు ఇప్పుడు విద్యుత్ చార్జీలు పెంచడం దారుణమన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలతో పాటు నిత్యవసర వస్తువులు ధరలు తగ్గే విధంగా ప్రభుత్వం చర్యలు చేసుకోవాలని డిమాండ్ చేసారు. లేకపోతే ప్రజా ఉద్యమం తప్పదన్నారు.

పాఠశాలలకు మునగ మొక్కల వితరణ



డీఈవో వాసుదేవరావుకు మునగ మొక్కలు అందజేస్తున్న పల్ల వెంకన్న ట్రస్టు సభ్యులు

కడియం: జిల్లాలోని పాఠశాలల్లో పెంచుతున్న న్యూట్రి గార్డెన్స్‌కు స్థానిక పల్ల వెంకన్న ట్రస్ట్ దాదాపు లక్ష రూపాయల విలువైన 2 వేల మునగ మొక్కలను సోమవారం జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావుకు అందజేశారు. 19 మండలాల్లో పాఠశాలల్లో ఈ మునక మొక్కలను నాటనున్నట్లు డీఈవో తెలిపారు. హైబ్రీడ్ రకానికి చెందిన ఇవి నాటిన ఆరు నెలల్లోనే కాపు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పల్ల సత్తిబాబు, పల్ల సుబ్రహ్మణ్యం, పల్ల గణపతి పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

రాజమహేంద్రవరం సిటీ: మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు కోరారు. సోమవారం యూనియన్ ప్రతినిధులు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ ఎస్.వెంకట రమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఇంజినీరింగ్ విభాగంలో టెక్నికల్, నాన్ టెక్నికల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. టెక్నికల్ ఉద్యోగులకు రూ.29,200, నాన్ టెక్నికల్ ఉద్యోగులకు రూ.24,500 వేతనాలు ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల కుటుంబానికి రూ.10 లక్షలు, వైకల్యం కలిగిన వారికి రూ.5 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఆదివారాలు, జాతీయ, రాష్ట్ర సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 9వ తేదీలోగా తమ సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రాష్ట్ర ఉప అధ్యక్షుడు ఎస్ ఏసుబాబు, రాష్ట్ర కార్యదర్శి బి.ఏ సయ్యరాజు, రాజమహేంద్రవరం ప్రెసిడెంట్ సి.ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఎం.సాయి, కార్యదర్శిలు బి.బావాణి కుమార్, కోశాధికారి బి.శ్రీనివాస్, బి.దుర్గ గణేష్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరునికి పూజలు



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

ధవళేశ్వరం: స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నీలి కోటేశ్వరరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాధన కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి విచ్చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరస్వామి వారికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట రాజమహేంద్రవరం రూరల్ టీడీపీ అధ్యక్షుడు మత్సేటి శివప్రసాద్, కడియం ఎంపీపీ వెలుగుమంటి ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, ది ఆర్యాపురం కో–ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ యర్రమోతు ధర్మరాజు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బోట్‌మెన్ సొసైటీ సభ్యులు

సీటీఆర్ఐ: కోటిలింగాల బోట్‌మెన్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. రాష్ట్రంలో మొదటి సారి బోట్‌మెన్ సొసైటీలకు అనుమతులు మంజూరు చేసి, బోట్స్ మెన్‌కి ఉపాధి కల్పించినందుకు కృతజ్ఞతగా ఈ వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. బోట్‌మెన్ సొసైటీలకు అనుమతులు మంజూరు చేసినందుకు కలెక్టర్ ప్రశాంతికి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల రామ్‌కుమార్, రమేష్, సుందర్ కుమార్, రాజశేఖర్, రెడ్డి శ్రీనివాస్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

యాంత్రీకరణతో సమయం ఆదా

వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ శ్రీనివాస్

రాజమహేంద్రవరం రూరల్: వ్యవసాయసాగులో యాంత్రీకరణ పద్ధతులను అవలంబించడం ద్వారా సమయం, ఖర్చు ఆదా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందవచ్చని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి.శ్రీనివాస్ రైతులకు సూచించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు, ఆయన ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో భాగంగా నాలుగో రోజు సోమవారం రాజువోలు గ్రామంలో వ్యవసాయంలో యాంత్రీకరణ, ఎలుకల నివారణ యాజమాన్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయ యంత్రాల వినియోగం ద్వారా ఎక్కువ మంది వ్యవసాయం చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. జీపీఎస్ –గైడెడ్ ట్రాక్టర్ల నుంచి ఆటోమేటిక్ నీటిపారుదల వ్యవస్థల వరకు, వ్యవసాయ యంత్రాల్లో పురోగతి రైతులు అన్ని స్థాయిల్లో మరింత సమర్థవంతంగా, ఉత్పాదకంగా పని చేయడంలో సహాయపడుతున్నాయన్నారు. అగ్రికల్చర్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డా.డి.సాయి గంగాధరరావు మాట్లాడుతూ యాంత్రీకరణ వలన వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని అన్నారు. మూడు నుంచి నాలుగు సంవత్సరాలకొకసారి నేలను సబ్ సాయిలర్‌తో దున్నుట వలన నేలలో ఉన్న పోషకాలు ఉపరితలంలోకి చేరి మొక్కకు అందుతాయని, మొక్కల వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉపయోగించే వివిధ యంత్రాలు ప్రదర్శిస్తూ వాటి పని తీరు గురించి రైతులకు వివరించారు. అనంతరం ఎలుకల నివారణ కోసం విషపు ఎర తయారు చేసే విధానాన్ని ఎంటమాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.అనూష రైతుల సమక్షంలో ప్రదర్శన ద్వార వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ సీహెచ్ సునీత, డాక్టర్ హెచ్.శ్రీనివాస్ వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, గ్రామస్తులు, రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, ఆర్ఎస్‌కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎలుకల నివారణ కోసం విషపు ఎర తయారీ విధానంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆదరణ-విశ్వకర్మ యోజనను అమలు చేయండి



రూరల్ తహసీల్దార్ కుమార్‌కు
అర్జీ అందిస్తున్న దివిలి ప్రభాకరరావు

రాజమహేంద్రవరం రూరల్: ఆదరణ–విశ్వకర్మయోజనను త్వరితగతిన అమలు చేయాలని సామాజిక కార్యకర్త దివిలి ప్రభాకరరావు సోమవారం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహసీల్దార్ పీవీవీజేఎస్ కుమార్‌కు అర్జీ అందజేశారు. ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా 2023 సెప్టెంబరు 17వ తేదీన దేశ ప్రజలకు 18 రకాల 'ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం' ప్రవేశపెట్టారని, ఆ పథకాన్ని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆదరణ–విశ్వకర్మయోజనగా మార్చి ఇంత వరకూ అమలు చేయలేదన్నారు. ఇప్పటికే 18 రకాల చేతివృత్తి కళాకారులు ఆదరణ–విశ్వకర్మయోజన పథకానికి అనేక మంది దరఖాస్తు చేసుకునేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వం త్వరితగతిన ఈ పథకాన్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాని మంత్రికి సైతం లేఖలు రాసినట్టు ప్రభాకరరావు తెలిపారు. ధవళేశ్వరం గ్రామానికి చెందిన పాలూరి రామారావు దివ్యాంగుడైన తనకు ప్రస్తుతం ఉన్న రేషన్‌కార్డును 35 కేజీల రేషన్‌కార్డుగా మార్పు చేయాలని పీజీఆర్ఎస్‌లో తహసీల్దార్‌కు విన్నవించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా దీపోత్సవం



సత్యసాయి సమాజ సేవా కేంద్రంలో లింగాకృతి దీపోత్సవం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి వేడుకల ప్రారంభం సందర్భంగా రాజమహేంద్రవరం ఆల్కాట్ గార్డెన్ వద్ద ఉన్న శ్రీ సత్యసాయి సమాజ సేవా కేంద్రంలో ఆదివారం రాత్రి కార్తిక మాస సమారాధన, దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలు లింగాకృతిలో దీపాలను వెలిగించారు. నిడదవోలు సూరిబాబు భజన బృందం నామ సంకీర్తన ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఉన్న సత్యసాయి సేవా సంస్థల అన్ని యూనిట్లు సమైక్యంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశాయి.

ఆర్టీసీ అధికారులు

జిల్లా ప్రజారవాణా అధికారి	షర్మిల అశోక	91542 91407
రాజమహేంద్రవరం డీఎం	షేక్ షబ్నం	99592 25535
డిపో అసిస్టెంట్ మేనేజర్	అజయ్‌బాబు	73829 12141
డిపో అసిస్టెంట్ ఇంజనీర్ (గ్యారేజ్)	ఎస్.నాగలక్ష్మి	79890 45549
సీనియర్ మెడికల్ ఆఫీసర్	ప్రసూనాంబ	97014 50208
డిప్యూటీ మెకానికల్ ఇంజనీర్ జోన్–2	రవిశంకర్	99592 25789
డీపీటీవో అకౌంట్స్ ఆఫీసర్	ఆర్‌వీ కోటేశ్వరరావు	99592 25529
అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (కార్గో)	కె.మాధవ్	73311 47262
డీపీటీఓ పీఆర్‌ఓ	బి.శివకుమార్	73829 09283
చీఫ్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్	బి.మోహన్ కుమార్	73829 10603
రిజర్వేషన్ కార్యాలయం ఇన్‌చార్జ్	మహ్మద్ రియాజ్	99592 25561
డీపీటీఓ రీజినల్ కోర్ గ్రూప్ మెంబర్	జి.కృష్ణ	73829 09296
మెకానికల్ అసిస్టెంట్ ఇంజనీర్	జీఎల్ఎన్ మూర్తి	73829 11418
డీపీటీఓ ఆఫీస్ సూపరింటెండెంట్	టి.మల్లేశ్వరరావు	73829 09279

పోలి పాడ్యమి పూజలు



రాజమహేంద్రవరం పుష్కరాల రేవులో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



రావి చెట్టు వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



దీపాన్ని దానమిస్తున్న మహిళలు

సీటీఆర్ఐ(రాజమహేంద్రవరం): పోలి పాడ్యమిని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. కార్తిక మాసం ముగిసిన తరువాత వచ్చిన పాడ్యమి రోజున భక్తులు పోలి పాడ్యమిగా జరుపుకొంటారు. ఈ పోలి పాడ్యమి సోమవారం కావడంతో తెల్లవారు జామునే మహిళలు పెద్ద సంఖ్యలో గోదావరి ఘాట్‌ల వద్దకు చేరి అరటి డొప్పల్లో 30 ఒత్తులతో దీపాలను వెలిగించి నదిలో వదిలిపెట్టారు. ఇలా చేసి పోలి పాడ్యమి రోజున స్వర్గప్రాప్తి పొందిందని పురాణ కథ చెబుతోంది. ఈ రోజు ఉదయం 6 గంటల లోపు దీపాలను వెలిగించి పోలిని స్వర్గానికి సాగనంపడానికి పుష్కర ఘట్ వద్ద మహిళలు దీపాలను నదిలో వదిలి కార్తిక మాసానికి స్వస్తి చెప్పారు.



గోదావరిలో కార్తిక దీపం వదులుతున్న మహిళలు

అదానీ ద్వారా విద్యుత్ కొనుగోలులో అవినీతి

రాజమహేంద్రవరం రూరల్: అదానీ ద్వారా సెకీ నుంచి విద్యుత్ కొనుగోలులో అవినీతి జరగలేదా ..అప్పుడు సీఎంగా ఉన్నది జగన్ కాదా అని మాజీ మంత్రి, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రశ్నించారు. సోమవారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ఎఫ్‌బీఐ ఎఫ్ఐఆర్‌లో జగన్ మీద ఆరోపణలు చేస్తే తన మీద కాదంటున్నారన్నారు. గత ప్రభుత్వ తప్పుడు ఒప్పందాలపై విచారణ జరుగుతోందన్నారు. రివర్స్ టెండర్ల పేరుతో పోలవరం నిర్మాణాన్ని నిలిపివేయలేదా అని ప్రశ్నించారు. సామాజిక మాధ్యమాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌పై అభ్యంతరకర పోస్టులు పెట్టినవారు శిక్ష అనుభవిస్తారన్నారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
1) MAHINDRA 475 2017 MODEL AP05 DS 9438
2) MF 241 PD 2023 MODEL AP40 H 0265
Cell : 95021 92320
2nd Floor, Opp. Vamsi Krishna Children Hospital, T Nagar, RAJAHMUNDRY.